క్లుప్తంగా

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

చిట్యాల: పదో తరగతి విద్యార్థులు చక్కగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని డీసీఈబీ అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్య సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్‌లో ప్రత్యేక తరగతులను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చిలో జరుగబోయే వార్షిక పరీక్షలకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఉపాధ్యాయులు ఎస్ఏ-1 పరీక్ష ఫలితాలలో వచ్చిన విద్యార్థి స్థాయిని బట్టి ఏబీసీ గ్రూపులుగా విభజించి సీ గ్రూపు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తరచుగా హాజరుకాని విద్యార్థుల ఇళ్లను ఉపాధ్యాయులు సందర్శించి 100శాతం హాజరయ్యే విధంగా కృషిచేయాలని చెప్పారు. డిసెంబర్ చివరి వరకు సిలబస్ పూర్తిచేయాలని కోరారు.

ప్రత్యేక పూజలు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని శివాలయం సోమవారం భక్తులలో కళకళ లాడింది. కార్తీక మాసం తొలి సోమవారం కావటంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. తెల్లావారు జామునుంచే మహిళలు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించడంతో పాటు ఉసిరి చెట్టు, రావి చెట్టు వద్ద దీపాలను వెలింగించారు. ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



కాటారం: ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో మండలంలో ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ సీఈఓ ఎడ్ల సతీశ్‌కుమార్ అన్నారు. మండలంలోని జాదారావుపేటలో పీఏసీఎస్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సతీశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు పోచయ్య, శ్రీకాంత్, గట్టయ్య, రవి, భాస్కర్, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి



సాంబయ్య(ఫైల్)

భూపాలపల్లి రూరల్: చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం భూపాలపల్లి మండలం కమలాపూర్‌లో జరిగింది. గ్రామానికి చెందిన పెద్దమేని సాంబయ్య(46) తన మిత్రులు భాషవెని సమ్మయ్య, గన్నమేని రమేష్‌తో కలసి గ్రామంలోని దమ్మన్నకుంట చెరువులో చేపల వేటకు వెళ్లారు. ఈ క్రమంలో సాంబయ్య గుండెపోటుకు గురై చెరువులోనే కుప్పకూలాడు. దీంతో స్నేహితులు వెంటనే సాంబయ్యను చెరువు నుంచి బయటకు తీసి ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాగా, నిరుపేద సాంబయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

వ్యక్తికి గాయాలు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని చొక్కాల గ్రామ శివారులో ఆగి ఉన్న లారీని ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ముకునూరుపాలెం గ్రామానికి చెందిర పోట్ల నర్సింహారావు అనే వ్యక్తి చొక్కాల గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ద్విచక్రవాహనంపై వేగంగా వస్తు లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో నర్సింహారావుకు గాయాలు కావటంతో గమనించిన గ్రామస్తులు వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహించారు.

మాయమాటలు నమ్మి మోసపోవద్దు



మొగుళ్లపల్లి: బంగ్లాపల్లిలో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి



శాయంపేట: మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

మొగుళ్లపల్లి: పార్టీలు మారే నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వేములపల్లి, బంగ్లాపల్లి, కాసులపహడ్, గుడిపహడ్, నర్సింగపూర్ గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీ మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిందన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కేంద్రం నిధులు ఇస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బీజేపీ మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ పాల్గొన్నారు.

శాయంపేట: బీజేపీతోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని మైలారం, హుస్సేన్‌పల్లి, పత్తిపాక, శాయంపేట గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, ప్రముఖ న్యాయవాది లెక్కల జలేందర్ రెడ్డి, మొగిలి, వనం నిర్మలదేవరాజ్, కోడెపాక స్వరూపసంజీవరావు, బాసాని విద్యాసాగర్, ఉప్పు రాజు, కానుగుల నాగరాజు, కొత్తపెల్లి శ్రీకాంత్, మేకల సుమన్ పాల్గొన్నారు.

టేకుమట్ల: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు విజయమ్మ అన్నారు. సోమవారం మండలంలోని గర్మిళ్లపల్లిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మేనిఫెస్టో, ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఓటర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గుర్రపు నాగరాజు, బండారి సమ్మయ్య, నాయకులు సుమన్‌రెడ్డి, దేశెట్టి సునీల్, పంజాల కుమార్, శ్రీపతి రవి, దానవేని కుమార్ పాల్గొన్నారు.

మాదిగలంతా బీజేపీకే ఓటు వేయాలి

భూపాలపల్లి రూరల్: ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చినందున నియోజకవర్గంలోని మాదిగలు, మాదిగ ఉప కులాలు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డికి ఓటేసి గెలిపించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్‌కుమార్‌మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు అంబాల చంద్రమౌళి, తిరుపతితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు బీజేపీకి మద్దతు తెలుపుతున్నామన్నారు.

అవినీతి ప్రభుత్వానికి చరమగీతం పాడాలి



గంగారం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క



గంగారం: సీతక్కకు స్వాగతం పలుకుతున్న మహిళలు

- ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క

గంగారం: అవినీతితో కూరుకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఆకాంక్షను ఆనాడు ప్రజల బలిదానాలకు చలించిన కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ అందించారని, అందించిన తెలంగాణలో ఒక కుటుంబానికి సంబంధించిన వాళ్లకే లబ్ధి జరిగిందన్నారు. తెలంగాణలో కుటుంబపాలన పోయి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అందరించాలన్నారు. అనంతరం నేతకానిలు ఆదివాసీలతో సమానంగా హక్కులు కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే సీతక్కకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడుజాడి వెంకటేశ్వర్లు, వజ్జ సారయ్య, ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, విజయ రూప్‌సింగ్, కార్యకర్తలు సుంకరబోయిన మొగిలి, పురుషోత్తం, సారంగపాణి, సర్పంచ్‌లు సుంచ వెంకటలక్ష్మీ, మద్దెల సాంబయ్య, ఈసం సమ్మయ్య, చింత సారక్క, తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు మండల అధ్యక్షుడు అఫ్సర్ పాషా ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం, ముప్పనపల్లి గ్రామాల్లో ర్యాలీ తీశారు. ప్రచారంలో భాగంగా చేయిగుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేస్తూ సీతక్కను గెలిపించాలని కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జాడి రాంబాబు, జెడ్పీటీసీ కరన్‌చందుగాంధీ, తాటి రాజబాబు, సునార్కని శ్రీరాములు, సురేందర్, సుమన్, పొడెం శోభన్, కటకం మల్లయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు



గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి

మహదేవపూర్: సార్వత్రిక ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున మావోయిస్టులకు సహకరించవద్దని కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎనుకపల్లి గ్రామంలో పోలీసులు కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం డీఎస్పీ గ్రామస్తులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే మావోయిస్టులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమన్నారు. మావోయిస్టుల గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. గ్రామంలోకి అనుమానితులు, కొత్త వ్యక్తులు ఎవరు వచ్చినా పోలీసులకు తెలుపాలన్నారు. గ్రామంలో గుడుండా, గంజాయి, సార వంటి నిషేధిత వస్తువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సీఐ కిరణ్‌కుమార్, ఎస్సై రాజ్‌కుమార్, స్పెషల్ పార్టీ, సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమ్మ గుడికి విరాళం



విరాళం అందజేస్తున్న ఎర్రబెల్లి పున్నంచందర్

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి గుడికి మండల కేంద్రానికి చెందిన ఎర్రబెల్లి జనార్దన్‌రావు జ్ఞాపకార్థం అతడి సతీమణి భారతి, సోదరులు పున్నంచందర్‌రావు, కోటేశ్వరరావు పెద్దమ్మతల్లి గుడికి విరాళంగా ఒక లక్ష 116 రూపాయలను విరాళంగా అందజేశారు. అధ్యక్షుడు రావిశెట్టి రమేష్, ఉపాధ్యక్షుడు దేవనూరి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి చెక్కసాంబయ్య, డైరెక్టర్లు నీరటి మహేందర్, కుమారస్వామి, సాంబమూర్తి, నరేష్, తిరుపతి, ఓదెలు, ఓదెలు, వనం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ శాతం పెరిగేలా చూడాలి



మహాముత్తారం : అధికారులకు సూచనలు చేస్తున్న ఎన్నికల అబ్జర్వర్ శ్రీధర్



పలిమెలలో..

మహాముత్తారం/పలిమెల: గ్రామాల్లో పోలింగ్ శాతం పెరిగేలా చూడాలని సెంట్రల్ అబ్జర్వర్ శ్రీధర్ అధికారులకు సూచించారు. మహాముత్తారం మండలంలోని కనుకునూర్, రెడ్డిపల్లి, సింగారం, యత్నారం, నిమ్మగూడెం, యామన్‌పల్లి గ్రామాల్లో పలిమెల మండలంలోని దమ్మూరు, నీలంపల్లి, ముకునూర్ గ్రామాలలోని పోలింగ్‌కేంద్రాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఏర్పాట్లను చూసి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం మాట్లాడుతూ ఓటరు స్లిప్పులు పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని బీఎల్ఓలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు పెద్ది ఆంజనేయులు, ప్రకాశ్ రెడ్డి, ఎస్సై సుధాకర్, పీఆర్ ఏఈ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

సమ్మేళనానికి తరలిరావాలి

చిట్యాల: జిల్లా కేంద్రంలో నేడు (మంగళవారం) నిర్వహించే ముస్లింల ఆత్మీయ సమ్మేళనానికి జిల్లాలోని ముస్లింలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమానికి విజయవంతం చేయాలని రాష్ట్ర మండల కో-ఆప్షన్ ఫోరం అధ్యక్షుడు ఎండి.రాజ్ మహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హోంశాఖ మాత్యులు మహ్మద్ అలీ వస్తున్నట్లు ఆయన తెలిపారు.

గిరిజనులు, గిరిజనేతరుల మధ్య చిచ్చు



మాట్లాడుతున్న ఆదివాసీ ఐక్య వేదిక నాయకులు

ఎస్ఎస్ తాడ్వాయి: ఓట్ల కోసం రాజకీయ నాయకులు గిరిజనులు, గిరిజనేతరుల మధ్య చిచ్చు పెడుతున్నారని గిరిజన సంఘాల ఐక్య వేదిక కన్వీనర్లు కొప్పుల రవి, మడి సాయిబాబు, పునెం రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు గిరిజనేతరులను రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని అన్నారు. ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరుల ఓట్ల కోసం రాజకీయ పార్టీలు వారిని మోసం చేస్తున్నాయన్నారు. ఆదివాసీ గూడాలలో గిరిజనలు, గిరిజనేతరులు కలిసి నివసిస్తున్నారని, ఓట్ల కోసం వారి మధ్య రాజకీయ పార్టీలు చిచ్చు పెట్టి పబ్బం గడిపే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 80 శాతం పైగా గిరిజనేతరుల చేతుల్లోనే భూములు ఉన్నాయని, వారి భూములను గుంజుకుంటారని ప్రచారం చేస్తూ పచ్చని ఆదివాసీ గూడాలలో రాజకీయ నేతలు చిచ్చు పెడుతున్నారని, దీనిని ఆదివాసీ నేతలు, గిరిజనేతరులు ఆలోచించాలన్నారు. ఓటు బ్యాంక్ కోసం గిరిజనేతరులను మోసం చేస్తున్నా రాజకీయ పార్టీల నేతల నమ్మొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త కబ్బాక శ్రావణ్‌కుమార్, తుడుందెబ్బ జిల్లా నాయకులు కోరగట్ల లక్ష్మణ్‌రావు, కుంజ నారాయణ, కొర్నిబెల్లి గణేష్, ఆదివాసీ సీనియర్ నాయకులు ఈసం యాదయ్య, సిద్దబోయిన సర్వేష్, నాగేశ్వర్‌రావు, పాయం కోటేశ్వర్‌రావు, సారయ్య, లక్ష్మినారాయణ, పాపారావు, సమ్మయ్య, కొర్నిబెల్లి విష్ణు పాల్గొన్నారు.

ఆదివాసీలకే పోడు పట్టాలివ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వెంకటాపురం(కె): ఏజెన్సీలో ఆదివాసీలకే పోడు భూమి పట్టాలు ఇవ్వాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రేగ గణేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నూగూరు గ్రామంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనేతరులకు పోడు భూమి పట్టాలు ఇస్తామని, 1/70 చట్టాన్ని సవరిస్తామని మంత్రి కేటీఆర్ మాట్లాడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీలో బీఆర్ఎస్ పార్టీకి ఓటర్లు, ఆదివాసీలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింత మోహనరావు, ప్రతాప్, మట్టి రమేష్, అనిల్, రాజబాబు, చంటి తదితరులు ఉన్నారు.

ప్రజా సేవకే జీవితం అంకితం

- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి అర్బన్‌ ప్రచారం నిర్వహిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

శాయంపేట: నియోజకవర్గ ప్రజల సేవకే తమ జీవితం అంకితమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని శాయంపేట, ఆరెపల్లి, మైలారం గ్రామాల్లో సోమవారం రాత్రి ప్రజా ఆశ్వీరాద యాత్రలో జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి యాత్ర నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో నిర్వహించిన రోడ్‌షోలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలు అధికారంలోకి వస్తే అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు, వివిధ కులవృత్తులకు సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. శాయంపేట మండల కేంద్రంలో రూ.కోటితో కమ్యూనిటీ భవనాన్ని అన్ని హంగులతో నిర్మిస్తామని, చేనేత సొసైటీలో సభ్యత్వాలు ఇస్తామని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్‌ను త్వరలో కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, సీనియర్ నాయకులు గట్ల విజయపాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మామిడి శంకర్‌లింగం, డైరెక్టర్ దాసరి సమ్మయ్య, మాజీ చైర్మన్ దిడ్డి రమేష్, మాజీ సర్పంచ్ వల్పదాసు చంద్రమౌళి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: మిషన్ భగీరథ ద్వారా నియోజవర్గంలోని ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించినట్లు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద యాత్ర సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 24, 25వ వార్డులో నిర్వహించి మాట్లాడారు. 2018లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పట్టణ ప్రజలకి కావలసిన అవసరాలు అభివృద్ధి పనులపై అధ్యయనం చేసినట్లు తెలిపారు. ప్రధాన సమస్యగా ఉన్న నీళ్ల, డ్రెయినేజీ వ్యవస్థ సమస్యను దాదాపు రూ.100 కోట్ల నిధులు కేటాయించి రూపుమాపినట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్నతమైన విద్య ప్రమాణాలతో ఇంటర్ కళాశాల డిగ్రీ కళాశాల బాలికల ఆశ్రమ పాఠశాల మైనారిటీ విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసుకొని ఎంతో ఘనంగా మెడికల్ కాలేజీలు కూడా ప్రారంభించినట్లు తెలిపారు. మరొక అవకాశం కల్పిస్తే భూపాలపల్లి పట్టణానికి సమగ్ర రూపకల్పనతో మాస్టర్ ప్లాన్ తీసుకువచ్చి డ్రెయినేజీ, విద్యుత్ వ్యవస్థపై ఎటువంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేస్తానన్నారు. చాలా ఏళ్ల క్రితం జీవనోపాధి కోసం వచ్చి నివసిస్తున్న చాలామందికి 58,59 జీఓల ద్వారా ఇంటి స్థలాలను, రాబోవు రోజుల్లో ఇళ్ల పట్టాలను అందించనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో 3వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాల, హైదరాబాద్ తరహాలో ఐటీ టవర్, ఇండస్ట్రియస్ సహకారంతో పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేసి జిల్లాలో ఉన్న యువతి,యువకులకు ఉన్న నైపుణ్యతను వెలుగులోకి తీసుకురావడం కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మొగుళ్లపల్లి: పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంద రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యులు మంద మాధవరెడ్డి సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే, అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జోరుక సదయ్య, వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, ఉప సర్పంచ్ మందసంజీవరెడ్డి, రైతు సమన్వయ కమిటీ గ్రామ అధ్యక్షులు ఉడుత కొమురయ్య, వార్డు మెంబర్ దొంగల రమేష్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ వేశాల రాజు పటేల్, శీలం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

నాయకుల ప్రచారం

భూపాలపల్లి రూరల్: కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ.. పట్టణంలోని సుభాస్‌కాలనీలో 17వ వార్డు కౌన్సిలర్ ముంజపల్లి మురళి, 16 వ వార్డు ఇన్‌చార్జ్ బైరెడ్డి లక్ష్మారెడ్డి, 29వ వార్డు ఇన్‌చార్జ్ అల్లూరి కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను కాలనీ వాసులకు వివరిస్తూ సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వార్డుల అధ్యక్షుడు రమేష్, గోగుల శ్రీనివాస్‌రెడ్డి, అర్బన్ బీసీ సెల్ అధ్యక్షుడు చుక్క బాలరాజుగౌడ్, నాయకులు కట్ల నరసింహచారి, దాసరి బ్రహ్మారెడ్డి, భాస్కర్, సత్యనారాయణ, రజిత, తదితరులు పాల్గొన్నారు.



శాయంపేట: వెంకటరమణారెడ్డికి హారతితో స్వాగతం పలుకుతున్న మహిళ



శాయంపేట: మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

ఆరు అబద్ధపు పథకాలతో వస్తున్నారు..

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు



మంథని: ఓటు అభ్యర్థిస్తున్న పుట్ట మధు



మల్హర్: మల్లారంలో బీసీ నాయకుల ప్రచారం

మంథని: అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు ఆరు అబద్ధాలతో ముందుకు వస్తున్నారని, మన ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్‌బాబు ఐదేళ్లలో ఏం చేశాడో ఆలోచన చేయాలని బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంథని మండలం ఖాన్‌సాయిపేట, గోపాల్‌పూర్, చిన్న ఓదాల, గద్దలపల్లి, బిట్టుపల్లి, నగరంపల్లి, అక్కేపల్లి, మల్లేపల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. పాలకుర్తి మండలం రాణాపూర్, మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు.

మధు గెలుపుతోనే మంథని బాగు

తన తల్లి పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా అనేక మందికి అండగా నిలిచిన పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపంచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ కోరారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆరోవార్డు, రజక, నాయిబ్రహ్మణ, ఉస్మాన్‌పూర్, విశ్వబ్రహ్మణవీధి, భగత్‌నగర్‌తో పాటు ఇతర వార్డుల్లో పుట్ట మధుకర్‌ను ఆశీర్వదించాలని కోరారు.

పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలి

మంథని/మల్హర్: మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలని బీసీ సంఘం నాయకులు కోరారు. మండలంలోని మల్లారంలో బీసీ సంఘం నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య, బీసీ సంఘం మండల సీనియర్ నాయకులు రాంబాబు, కేశవ్, రవి, రాజు, సురేశ్, సాగర్, సదానందం, లక్ష్మయ్య, రాజయ్య, ఐలయ, శ్రీనాథ్, రమణయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారం రావాలి..

మహదేవపూర్: బీసీలకు రాజ్యాధికారం రావాలని రాష్ట్ర బహుజన సేన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు వాసు కె.యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా పెద్దపల్లి అధ్యక్షుడు శంకర్, నియోజకవర్గ బాధ్యులు విజ్జగిరి సమ్మయ్య, సర్పంచ్ శ్రీపతిబాపు పాల్గొన్నారు.